# నిరుపేదల కోసమే ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు

- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు
- పిట్లంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహాలక్ష్మి పథకాలు ప్రారంభం

పిట్లం, డిసెంబర్ 10: నిరుపేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచిందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు అన్నారు. పిట్లం లోని ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు పథకాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి పది లక్షల రూపా యల వరకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లో 'మహాలక్ష్మి' పథకం ప్రారంభించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు రామిరెడ్డి, మోహన్‌రెడ్డి, జంబిగ హన్మాండ్లు, శివ, మురళీగౌడ్, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, నర్సింహాచారి, నజీర్, మోయిన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య శ్రీ పరిమితి పెంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు

## వాహనాల తనిఖీ

గాంధారి, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఎస్సై ప్రేమ్ దీప్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని ఎస్సై సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

## నిలకడగా నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం


ఆదివారం సాయంత్రానికి నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు

నిజాంసాగర్, డిసెంబర్ 10: నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి నిలకడగా ఉన్నట్లు నీటి పారుదల శాఖ ఏఈ శివకుమార్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405.00 అడుగుల (17.80 టీఎంసీలు)కు గాను 1403.86 అడుగుల (16.16 టీఎంసీలు) నీరు నిలువ ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో లేదన్నారు. ఆయకట్టు కింద యాసంగి పంటల సాగు కోసం త్వరలో నీటిని విడుదల చేయనున్నామని చెప్పారు.

## కార్తిక దీపోత్సవం




పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయం వద్ద శనివారం రాత్రి కార్తిక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో లక్ష దీపాలను వెలిగించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ నిర్వాహకుడు తేజస్వామి ఆధ్వర్యంలో కొనసాగాయి.

–పిట్లం, డిసెంబర్ 10

## శబరిమాత ఆశ్రమంలో భజనలు


భజన చేస్తున్న భక్తులు

తాడ్వాయి, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని సద్గురు శబరి మాత ఆశ్రమంలో మాత భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ప్రతి నెలా రెండో శనివారం రాత్రి పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆశ్రమానికి చేరుకుంటారు. మొదట మాత పా దుకుల పూజ నిర్వహిస్తారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శనివా రం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు భజన చేస్తారు. ఆశ్రమానికి వచ్చిన భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## గుర్తుకొస్తున్నాయ్..

- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పొతంగల్ జడ్పీహెచ్ఎస్ 2004-05 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు

కోటగిరి, డిసెంబర్ 10 : పొతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 2004–05 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఎక్కడెక్కడో ఉన్న స్నేహితులందరూ ఒకే వేదికపై కలు సుకొని రోజంతా సందడిగా గడిపారు. ఆనాడు చదువునే ర్పిన గురువులను సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సత్క రించారు. విద్యార్థి దశలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసు కున్నారు. ప్రస్తుతం చేస్తున్న వ్యాపారాలు, ఉద్యోగాలు, కుటుంబీకుల వివరాలను ఒకరినొకరు అడిగి తెలుసుకు న్నారు. అకాల మరణం చెందిన గురువులు, విద్యార్థులను తలుచుకొని సంతాపం ప్రకటించారు.

## మోస్రా పీహెచ్‌సీ పరిధిలో పారిశుద్ధ్య పనులు

మోస్రా (చందూర్), డిసెంబర్ 10 : మోస్రా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిసరాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు ఆదివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పీహెచ్‌సీ పరిసరాల్లో చెత్త పేరుకుపోవడంతో వైద్యుడు విజయ్‌కుమార్. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌కు విషయాన్ని తెలిపారు. దీంతో పంచాయతీ కార్మికులతో పరిసరాలను శుభ్రం చేయించారు.

## పోసానిపేట్ వీడీసీ కార్యవర్గం ఎన్నిక


పోసానిపేట్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

రామారెడ్డి, డిసెంబర్ 10: మండలంలోని పోసానిపేట్ గ్రామాభివృద్ధి కమిటీ (వీ డీసీ) కార్యవర్గాన్ని సర్పంచ్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శనిగరపు సాయిలు, ఉపాధ్యక్షుడిగా గాండ్ల ప్రవీణ్, కోశాధికారిగా బండి నర్సింహులు, కార్యదర్శిగా రాజుతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లా డుతూ.. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అంబటి నాగరాజు

డిచ్‌పల్లి, డిసెంబర్ 10 : ఏబీవీపీ 69వ రాష్ట్ర మహాసభలు ఢిల్లీలో నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించగా.. డిచ్‌పల్లి టీయూ శాఖకు చెందిన అంబటి నాగరాజును రాష్ట్ర కార్య వర్గసభ్యుడిగా నియామకం చేసినట్లు అధ్యక్షుడు జానారెడ్డి ఆదివారం తెలి పారు. నాగరాజు మాట్లాడుతూ.. విద్యా ర్థుల్లో జాతీయతా భావం పెంపొందించే దుకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు


సభలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 10 : నగర శివారులోని బోర్గాం లక్ష్మీగణపతి ఆలయంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం –ఇందూరు ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై మాట్లాడారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేస్తానని, బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు అందజేస్తానని అన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. శివకేశవులకు ప్రీతికరమైన కార్తిక మాసంలో వనభోజనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగర నలుమూలల నుంచి సుమారు 500 మంది బ్రాహ్మణులు కార్యక్రమానికి హాజరయ్యారు. దీపారాధన, విష్ణు, లక్ష్మీ సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రొట్టె సురేశ్, కోశాధికారి పుల్కల్ రమేశ్, మేడిచర్ల శ్రీనాథ్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, ప్రకాశ్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.